స్కెచ్

పరంధామయ్య

శ్రీ 'రామకృష్ణ'

పరంధామయ్య పలుకుబడిగల పెద్ద మనిషి. ఆ ఊళ్లో ఆయన కు చాలా పేరుంది. ఆ మాటకొస్తే ఆ జిల్లాలో ఆయన్ను ఎరగనివారులేరు.

పరంధామయ్యగారు ఎంతో పెద్ద మనిషి. అయినా పొట్టిగా నె ఉంటాడు. ఇంగ్లీషురాదు. వాస్తవానికి తెలుగేరాదు. అయినా అంతర్జాతీయ రాజకీయాల్లోకూడా ఆయన పుస్కలంగా ఉపన్యసించగలడు.

పరంధామయ్యగారు ఏ ఎండాకాగొడుగు పట్టే రకంకాదు. అందుకే ఆయిన ఎప్పుడూ ప్రభుత్వాన్నే మద్దతు చేసేవాడు. ఇంగ్లీషువాళ్ళు వెళ్ళాకకూడా ఆయన ప్రభుత్వాన్నే మద్దతు చేస్తున్నాడు. ఆ విషయంలో ఆయన వైఖరి మారలేదు. మారిందల్లా ఆయన వేషం. ఆయన ఎప్పుడూ గ్లాస్కో పంచలు కట్టేవాడు. ఇప్పుడు అంతా ఖాదీనే కట్టున్నాడు.

అందుకు కారణం మనకు తెలియదు. ఆ తర్వాత గాంధీటోపీకూడా పెట్టున్నాడు. దానికి కారణం మనకు తెలుసు. బహుశా కొత్తగా ఎమ్. ఎల్. ఎ. అయిన వాళ్ళ పెద్దన్నగారి తోడల్లుడి బావమరది గోవర్ధనరావు కారణం కావొచ్చు.

పరంధామయ్యకు గోవర్ధనరావు మనకు మామ అవుతాడు. గోవర్ధనరావు టోపీ పెట్టాడు. ఆయన ఎప్పటి నుంచి ఆ గాంధీటోపీ పెట్టున్నాడో చరిత్రకందదు. ఆయనకు గతంలో చరిత్రలేదు. ఆయన వెలుగులోకి వచ్చింది ఇటీవల ఎన్నికల్లో.

అంతకుముందు గోవర్ధనరావుగారు ఎం చేసేవారో ఎవరికీ అంతగా తెలియదు.

ఏమైనా గోవర్ధనరావుది నిండైన విగ్రహం. ఆయన మితభాషి. అందుకనే అసెంబ్లీలో కూడా నోరెత్తి ఎరుగడు.

గోవర్ధనరావుకు కావలసినవాడు పరంధామయ్య. అందుకనే పరంధామయ్య కూడా గాంధీటోపీ పెట్టాడు.

పరంధామయ్య ఎప్పుడూ చిన్న కారులోనే తిరుగుతాడు. ఆయనకు చిన్న కారు లేదు. అయినా బాధపడే మనిషికాదు. ఆయన దేశంమనిషి: ప్రజల మనిషి. ఆసంగతి ఎవరో అన్నదికాదు. ఇటీవల ఆయనే ఒప్పుకున్నాడు.

ఈ మధ్య పరంధామయ్య మీటింగులు కూడా చెపుతున్నాడు. ప్రతి మీటింగులోనూ 'నాప్రజ-నాప్రజ' అంటూ ప్రతి వాక్యానికీ ఆణిముత్యాల్లాంటి మాటలలో మెరుగులు దిద్దేవాడు.

గోవర్ధనరావుకు పరంధామయ్య అంటే అందుకనే ప్రాణం.

పరంధామయ్య ఎప్పుడూ ఊళ్లో ఉండడు. ఎప్పుడూ ఏదోఊరు తిరుగుతూనే ఉంటాడు. ఆయనకు కోర్టు తగాదాలు లేవు. సివిల్ కేసులు ఆయన దగ్గరకు రేరవు. ఆయనకు దమ్మిడీ ఆస్తి లేకపోటానికి కారణం అదే.

పరంధామయ్య స్వంతపనులంటూ ఉండవు. అసలు ఆయనకు ఆయనే స్వంతంకాదు. ఆయన దేశం మనిషి. ప్రజల మనిషి.

పరంధామయ్యగారెప్పుడూ ఫస్టు క్లాసులోనే ప్రయాణం చేస్తారు. అతి విలువైన సిగరెట్లే కాలుస్తారు. అతి నాజుగ్గాగాని నవ్వరు.

అసలు ఆయన తరహాయే అంత.

పరంధామయ్యకు పోలీసుశాఖకు సంబంధం ఈనాటిదికాదు. ఆయన క్రితం జన్మనుంచీ ఆ అవినాభావ సంబంధం ఉంది.

పరంధామయ్య జాలిగుండె మనిషి. ఆయన అనేకమందిని పోలీసులనుంచి రక్షించాడు. అనేక పేలు కర్చుపెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీపావళి మతాబాల్లా వందరూపాయల నోట్లు కట్టలు తగలేసిన ఘట్టాలూ ఉన్నాయి. అయినా ఆయన డబ్బు విషయంలో వెనుకాడే మనిషి కాదు.

ఆ మాటకొస్తే ఆ డబ్బు ఆయన స్వంతకాదు. అది ఆ యా పార్టీది. ఆయనకు స్వంతం అంటూ ఏమీలేదు. ఆయన ప్రజల మనిషి.

పరంధామయ్యగారికి మీసాలు లేవు. ముచ్చటైన క్రాఫింగ్ కటింగ్ ఉంది. దానిమీద క్రీములేని రోల్డ్ గోల్డు కళ్ళజోడు పెడ్తాడు. పండులా స్నానంచేసి తలకాయ దువ్వుకొని బట్టలు కట్టుకుని బోర్సెట్టుకుంటాడు.

ఏ మినిస్టరూ అలా ఉండడు. ఏ నాయకుడు అలా ఉండడు. ఆయన కున్న పలుకుబడి అంతనాకు అందదు. ఆయన వేషమూ- డాబుసరిమాటలూ- అమ్మి బ్రతుకు తున్నాడు అంటారు గిట్టనివాళ్ళు.

అది వాస్తవం కాకపోవచ్చు. ఆయన పలుకుబడికి కారణం ఆయన కొబ్బరితోట కావొచ్చు. ఆ తోట ఆయన స్వంతంకాదు. అందులో అద్దె కుంటున్నాడు. ఆయన అద్దె నెలనెలా యివ్వడు. అడిగినా యివ్వడు. దులిపినా యివ్వడు. ఏంపెద్దమనిషివయ్యా అని ఆ ఆసామి బజార్లోకి లాగినా యివ్వడు.

ఆయనకు బజారొకటి యిల్లొకటీ కాదు. ఆయన కాతారతమ్యంలేదు. ఆయన హృదయంలో సంకుచిత తత్వానికి చోటులేదు.

ఆ తోట ఆసామి కొంచెం దూకుడుగల మనిషి-ఆమాట నవ్వుతూ అన్నాడు పరంధామయ్య. ఆ రోజు అడ్డమైనవిట్లు తిన్నాకనే అన్నాడు ఆ మాట. విట్లు తిన్నాననే చింత ఆ మానవుడికి లేదు. అతను ఎదురు తిట్టడు. తిట్టే కొట్లాట జోరుంది. కొట్లాటలంటే ఆయన కిష్టంలేదు. ఆయనది శాంతియుత విధానమే. దానికి కారణం ఆయన యిటీవల పెడ్తున్న గాంధీటోపీ కావొచ్చు.

అన్ని తిట్లుతిని అలా నిర్లిప్తతగా ఎలా నవ్వాడో- అని అస్మదాదులకు విస్మయం కలిగినమాట వాస్తవం.

ఆ తర్వాత అందులో కీలకం ఆయనే చెప్పాడు. ఆయనకు కష్ట సుఖాలు రెండూ ఒక్కటే- దూషణ భూషణలు రెండూ ఒక్కటే.

ఆ సంగతే భగవద్గీతలో ఉంది. ఆయన జ్ఞానం అంత పరాకాష్ట నొందింది.

ఏమైనా ఆయన కొబ్బరితోట ఆయన పలుకుబడికి కారణం- ఆ విషయం అందరికీ తెలుసు.

ఏ ఆఫీసరొచ్చినా ఆతిథ్యమిస్తాడు పరంధామయ్య. ఆ విషయంలో భారత సంస్కృతిలోని విశిష్టత ఆయనలో మూర్తీభవించింది. అతిథి-అభ్యాగతి-అన్నారు.

ఆఫీసరు రావటంతోటే ఆకొబ్బరి చెట్టెక్కించి - బొండాలు కొట్టించి - చల్లటి నీరిచ్చి సేదతీర్చుతాడు పరంధామయ్య.

అంతటి ఉదారుడు పరంధామయ్య!

ఆ తర్వాత ఆయన పలుకుబడికి కారణం ఆయన చిరునవ్వు. అలా అందరూ నవ్వలేరు. అది ఆయనకే చెల్లింది.

కొత్తా పాతా లేదు పరంధామయ్యకు. ఆయనకు అందరూ సమానమే. 'ఓ! కులాసానా!' అని అలా అలా అంటూనే ఉంటాడు.

ఆ మాట అందర్నీ అంటాడు. అన్నాక ఓ చిరునవ్వు విసురుతాడు. అలా అందరూ అందర్నీ పలకరించలేరు. అలా అందరూ నవ్వలేరు. అందుకనే మరెవ్వరికి ఆ పలుకుబడి లేదు.

పరంధామయ్య ఎంతచెప్తే, గోవర్ధనరావు అంత. గోవర్ధనరావుకి కొండంత పలుకుబడిఉంది. ఆ సంగతి పరంధామయ్యేఅన్నాడు. ఆయన మినిస్టరు కూడా పోతున్నాడట! ఆ సంగతీ బయటపెట్టింది పరంధామయ్యే.

పరంధామయ్య అనేక మందికి పర్మిట్లు ఇప్పించాడు. అన్ని రకాల పర్మిట్లూ యిప్పించాడు. ఆయన స్వంతానికి ఏమీ ఉపయోగించుకోలేదు.

అంతటి నిష్కామ కర్మడు పరంధామయ్యగారు. పరంధామయ్య స్నేహపాత్రుడు. అందరినీ ఆయన ప్రేమిస్తాడు. అందరి బుజాల మీద చేతులు వేస్తాడు. అప్పుడే పరిచయమైనా ఆజన్మ స్నేహితునిలా కౌగిలించుకుంటాడు.

అంతటి స్నేహ పాత్రుడు పరంధామయ్య. అందుకనే గోవర్ధనరావుకీ పరంధామయ్యకూ అంత స్నేహం. ఇద్దరూ ఓ సందర్భంలో తననిమాట నిజమే. ఇద్దరూ ఓ సందర్భంలో పడుకోని మాట యదార్థమే.

అయితేయిద్దరూ ప్రజలమనుషులే. ఇద్దరూ కాళ్లలోనే తిరుగుతారు. ఇద్దరూ ఒకే హోటల్లో ఒకే గదిలో దిగుతారు. గిట్టనివాళ్ళు వారిని మాసికపటక దమనకులు అనేవాళ్ళు. ఆ సంగతి వాళ్ళకు విన్నారు.

ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతాయి. అందులో ఇద్దరూ ఏనుగు గున్నట్లాటివారు అందుకని వారికా భయం లేదు.

ఏమైనా వారి స్నేహం చూసి అందరూ ఆశ్చర్యపోయేవారు. ఎలక్షన్లు దగ్గరకు వస్తున్నాయి. వస్తున్న కొద్దీ వాళ్ళిద్దరూ దగ్గరౌతున్నారు.

ప్రతి మీటింగుకూ యిద్దరూ వచ్చేవారు. ప్రతి అవకాశాన్నీ వినియోగించుకునేవారు.

'నా ప్రజ - నా ప్రజ' అంటూ కత్తుల్లాంటి మాటల్ని ఒకర్నిమించి ఒకరు విసరేవారు. వారా మాటన్నాక వారి ప్రజ చప్పట్లు కొట్టిన తరుణాలు, లేకపోలేదు. అలా జరిగాక ఓసారి గోవర్ధనరావు కళ్ళింట నీరెట్టుకున్నాడని కూడా వినికిడి.

ఆటంబాంబుపడి రెండు ప్రక్కలైన భూమండలంలా పరంధామయ్య-గోవర్ధనరావుల స్నేహం ఆకస్మాత్తుగా తెగిపోయింది. అందుకు అసలైన కారణం ఎవ్వరికీ తెలియదు.

అందరూ ఆశ్చర్యపోయారు. ఎవరికి తోచినట్లు వారూహించారు. మహాసభల్లో పురుషులను తండ్రులనీ, స్త్రీలను తల్లులనీ, ఇద్దరూ సంబోధించేవాళ్లు. అంత మంచివాళ్ళు వాళ్ళిద్దరూ.

అటువంటిది వారిద్దరి మధ్యనూ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనుంటోంది. ఇద్దరూ కలసి ఒకే వారకాంతను, చిరకాలం పోషించిన సందర్భమే వారి గాఢ స్నేహానికి, గీటురాయి లాటి నిదర్శనంలా ఉండేది.

ఆలాటిది విడిపోయారు. అంతే కాదు. గోవర్ధనరావు దగాకోరనీ, వాడు పర్మిట్లు యిప్పించి లక్షలు గడిస్తున్నాడనీ, వాడిమొహం వాడికి మంత్రేసుటనీ- యింకా ఆయన చేసిన సవాలక్ష ఘోర కార్యలను సోదాహరణంగా నిరూపించి ప్రచారం చేస్తున్నాడు పరంధామయ్య.

గోవర్ధనరావుకూడా యథోచితంగా పరంధామయ్యను తిట్టూనే ఉన్నాడు.

పూటకు తికానా లేనివాడిని మనిషినిచేసి నలుగురిలో నిలబెట్టాననీ - వాడికి ఖద్దరు బట్టలు కుట్టించి నాయకుణ్ణిచేసాననీ, తనపేరు ఉపయోగించుకుని, అనేక దుర్వ్యాపారాలలో బోలెడు సంపాదించాడనీ, తారీఖులతో దస్తావేజులతోసహా ప్రచారం చేస్తున్నాడు గోవర్ధనరావు.

ఎన్నికల్లో జరిగిన రాజీ సంప్రదింపులు విఫలమయ్యాక, పరంధామయ్య గోవర్ధనరావుతో పోటీదేశాడు.

గోవర్ధనరావు ఓడిపోయాడు. డిపాజిట్టు దక్కలేదు. పరంధామయ్య గెల్చాడు.

పరంధామయ్య తన విజయాన్ని పురస్కరించుకుని పార్టీ యిచ్చాడు. ఆ పార్టీకి గోవర్ధనరావుని పిలవాడు. ఆయనే అధ్యక్షుడు. గోవర్ధనరావుని పిలచి తన ఉదారతను మరొకసారి నిరూపించుకున్నాడు పరంధామయ్య.

గోవర్ధనరావు ఆ మీటింగులో అంతా పరంధామయ్యను గురించే చెప్పాడు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు తప్పవనీ - పోటీలు తప్పవనీ - అంతమాత్రాన వ్యక్తుల స్నేహాలు బెడిసిపోకూడదనీ-వివరించి - పరంధామయ్యను మంత్రికమ్మని ఆశీర్వదించాడు. ఆ తరువాత ఆనందబాష్పాలు కార్చాడు గోవర్ధనరావు.

ఆనాటినుంచీ మళ్లీ ఆ మిత్రులు ఒకటైనారు. పరంధామయ్య లాంటి ప్రజాసేవకుడు లేడని, బల్లగుద్ది ఉపన్యాసాలు చేస్తూ గతాన్ని విస్మరించాడు గోవర్ధనరావు.

పరంధామయ్య మంత్రిఅవుతున్నాడట! అడవిమంటలా వ్యాపించింది ఆ వార్త. ఆ రహస్యం బయట పెట్టింది ఎవరో కాదు, మన గోవర్ధనరావు.

అంతటి ఉద్దండుడు పరంధామయ్య!

రష్యా విప్లవాధినేత లెనిన్

(ఏప్రిల్ 22 లెనిన్ జయంతి)

తెలుగు రచయితకు బహుమానం

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంచే

హిందీ సాహిత్య ప్రపంచంలో ప్రతియేటా ప్రచురింపబడే పుస్తక గ్రంథాలకి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బహుమానాలిచ్చే యేర్పాటు ఒకటుంది.

ఆ యేర్పాటుమేరకు ఈ సంవత్సరం దాక్షిణాత్యులలో ఆంధ్రుడైన శ్రీ బాలశౌరిరెడ్డిగారికి మూడువందలు రూపాయలు బహుమానం లభించింది.

శ్రీ రెడ్డిగారు హిందీసాహిత్యంలో

శ్రీ శౌరిరెడ్డి

నిష్ణాతులు. సాహిత్యరత్న, సాహిత్యాలంకార పరీక్షలు కాశీలో చదివి పుత్తీస్లైలైరి. తమకు కల్గిన హిందీసాహిత్య పరిచయంతో శ్రీ రెడ్డిగారు ఆంధ్రసాహిత్యాన్ని హిందీ భాషాభిలాషులకు అందించటంలో యథోచితమైన కృషిచేస్తున్నారు.

ప్రస్తుతం బహుకృతిని పొందిన 'పంచామృత్' గ్రంథంలో ఆంధ్ర ప్రాచీన కవులైన తిక్కన, పోతన, పెద్దన, వేమన, వేరుకూరి వెంకటకవుల సాహిత్యసంపదనుగూర్చి విపుల పరిచయం గావించారు. గ్రంథాదిని ఆంధ్రసాహిత్య విశిష్టతనుగూర్చి సుమారు 30 పేజీల వ్యాసంకూడా ఒకటుంది.

శ్రీ రెడ్డిగారి 'తెలుగుసాహిత్య కా ఇతిహాస్' అనే ఆంధ్రవాఙ్మయచరిత్ర ప్రస్తుతం అచ్చులోవుంది. ఆంధ్ర సాహిత్యానికి అమూల్యసేవ చేస్తున్న ఈ రచయిత ప్రస్తుతం దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసులో కార్యకర్తగా పనిచేస్తున్నారు.

లారీ ప్రమాదంలో ఒకరి మరణం

విజయవాడ, హైదరాబాద్ రోడ్డుపై

నందిగామ, ఏప్రిల్ 20

ఈనెల 18వ తేదీరాత్రి విజయవాడ - హైదరాబాద్ రోడ్డు పైనవున్నపేట సమీపంలో గుంట్లుపాటి అగ్రహారోడ్డువద్ద నెం. 897 కెడ్. టి. యల్. కాకినాయి లారీ ఒక లంబాడి గైతుపైనుండి పోయిన ఫలితంగా అతను వెంటనే చనిపోయాడు. లారీ డ్రైవరును కస్టడీలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

జయగీతి

వాడ్రేవు నారాయణమూర్తి

జయము విశాలాంధ్ర బాల
జయము బాలచంద్రుడా
జయగాథల ఆంధ్రచరిత
జగమంతా వెన్నెల.
ఖరగ్ పూరులో లోహం
కరిగించును ఆంధ్రుడు
బరహంపూర్ పట్టునేత
ప్రవర్తించు నాంధ్రుడు.
అరకులోయ గ్రొత్త వెలుగు
ఎలరించున దాత డే
సరకు రవాణా విశాఖ
సముద్రాన నాతడే.
తెలివలుకుల గోదావరి
తేనెపంట లతనివే
పాలకొల్లు బత్తాయిల
ప్రసిడినిగ్గు లతనివే
రాజకీయ వాణిజ్య, ప
రాయణమూ కూడలి
విజయవాడ తెనుగుతోట
విరజాజుల మంజరి
గుంటూరు పొగాకు ఘాటు
గుబాళించి నీమల
పంట్రు రూకలను నించు
భరతమాత గాదెల
పెన్నానది ప్రాంత మెపుడు
పెన్నిధి మనవారికి
సన్నబియ్య మధ్రకము
సరసతకున్ పోరికి
కళాసీలు దుబాసీలు
క్రయ విక్రయ నిపుణులు
కళాశీలు రౌదార్యం
గల మదరాసాంధ్రులు
మధుర తంజాపూరుల
మాధురి మన కానుక
పుదుకోట దక్షిణాంధ్ర
భూమీశుల పతాక
చిత్తూరు మలలవసించు
శ్రీనివాస దేవుడు
దత్తుడు కా డందరిపై
దయ చూపే ఆంధ్రుడు
మెట్టపైరు గట్టితనం
మెరయు చాళుక్యాంధ్రులు
పెట్టిన పేరే రాజం
పేటపిసలు నేతలు
పంచభూతములను నమ్మి
పైరు సిరుల నిచ్చిన
మంచి తెలిసె నసంతపురి
మారుతమున వేమన
మేలిమి విద్యల వరించు
నేటి హంపి వాసులు
కోలారున బంగారం
కొలగారులు ఆంధ్రులు
గొఱి మందల సాకి మేలు
కూర్చి నేయు కంబళి
పరాకు చిరాకు లేక
బళ్ళారిని మనవులి
వేరుసెనగ బుడగ లొసగి
పేరు గనిన తెనుంగు
నీరుపోసి, రాజధాని
నిలిపిన మన అనుంగు
హజారముల మజా బరంగు
హైదరబా దాంధ్రులు
ఖజానాలు నింపిన వా
ఘనుల ఘర్మ కణములు
జయగాథల ఆంధ్ర చరిత
జగమంతా వెన్నెల
జయము విశాలాంధ్ర బాల
జయము బాలచంద్రుడా.

నిశాలాంధ్ర

కథానిక

అమ్మమ్మ చెప్పినకథ

మూలం: బోరిస్ పోలియోవ్

అనువాదం: శ్రీ భవానీప్రసాద్

ఇటీవలినా ఫైడరోవ్నా యాకోలీవా మాస్కోలోని ఒక వైద్యకళాశాలలో ప్రొఫెసరు. ఉద్యోగం విషయంలో ఆమె చేసిన పరిశోధనల మూలంగా ఎంతో కీర్తి గడించింది. నేనవి విశ్రాంతి కేంద్రానికి పోతూ దోవలో కూతురు జెన్యాని చూడాలని నిశ్చయించుకుంది.

తల్లీ కూతుళ్ళ సంబంధమే కాకుండా వాళ్ళిద్దరిమధ్యా మిత్రత్వం వుంది. తమ తమ వ్యవహారాల్లో తలమునకలై వుండటంవల్ల ఒకరొకరు చూసుకుని చాలా సంవత్సరాలయింది. అయితే జెన్యా రాసే వుత్తరాలవల్ల ఫైడరోవ్నాకు తన కూతురు యోగక్షేమాలన్నీ ఎప్పటికప్పుడు తెలుస్తూనే వున్నాయి. కూతురూ అల్లుడూ జలవిద్యుత్ యింజనీర్లు. వోల్గామీద కడుతున్న పెద్ద ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. జెన్యా పనిలో అనుభవిస్తున్న సాధక బాధకాలన్నీ తల్లికి తెలుసు. కూతురు దగ్గరనుంచి వుత్తరం వచ్చినప్పుడల్లా ఫైడరోవ్నాకు తప్పటడుగులు వేస్తున్న పసిపిల్లగానాని, కాలేజీ విద్యార్థినిగానాని వూహాపథంలో మెరిసేది జెన్యా. ఓ పెద్దప్రాజెక్టులో పనిచేస్తున్న యింజనీరుగా ఎప్పుడూ వూహించలేకపోయేది. ఆరేళ్లకిందట కూతురు పుట్టిందని ఊరల్నుంచి రాసిందిజెన్యా. తరవాత ఒక పసిపాప ఫోటో పంపింది, దానికి అల్యోనా అని పేరుపెట్టానని చెబుతూ. హాస్పిటల్లో ఆ ఫోటో చూడని వారంటూ లేరు. ఆ గోజంతా ఫైడరోవ్నా మనసంతో ఎక్కడో వుంది. అనేకసార్లు చేస్తున్న పని తడిలేసి 'అమ్మమ్మ' 'మనవరాలు' అంటూ గొణుక్కుంది తనలో తానే నవ్వుకుంటూ.

అదంతా వెకటిసంగతి. బంగాళాపెంకు కప్పిన ఒక చిన్నయింటిముందు ఆగిందికారు. ఎప్పుడూ లేంది మనసులో ఏదో గుబులు ప్రవేశించింది. యీప్రపంచంలోకి అడుగుపెట్టి తనని అమ్మమ్మగా మార్చిన ఒక కొత్తవస్తువుని చూడబోతూంది. తలుపుతట్టేన్నే తెరుచుకుంది. ఒక పెద్దఅల్సేషియన్ కుక్కా, నల్లటి కళ్లూ వుంగరాల జుట్టూ వున్న ఓచిన్న పిల్లా వరండాలోకి పరుగెత్తుకొచ్చారు. యింటి ముందున్న కారుని చూడగానే గబుక్కున ఆగిపోయారు. పిల్లవేపు చూస్తూ వెనక్కాళ్ళమీద కూచుండుకుక్క. పిల్లేమో రొప్పుతూ ఒగరుస్తూ ఫైడరోవ్నావేపు చూస్తూ నిలబడిపోయింది. ఆసెకళ్ళు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నాయి.

తల్లి వెనకాలే కాస్లోంచి దిగిన జెన్యా "నీ మనమరాలది గో. అమ్మాయ్ యిలారా." అని అంది.

అమ్మమ్మనేపు చేయి చాపుతూ "నాపేరు అల్యోనా" అంది పరిచయం చేసుకుంటున్నదానికి మళ్లే. కుక్కవేపు ఒక చూపు విసిరి "నువ్వు నిజంగా అమ్మమ్మవేనా" అంది.

ఏం జవాబు చెప్పాలో తెలీక కూతురువేపు చూసింది ఫైడరోవ్నా. కొంటిగా నవ్వింది జెన్యా.

"నువ్వు అమ్మమ్మలాగా కనుపించడం లేదు. నాకు తెలుసులే" అన్నట్లు అంది. "మరా జెత్సీవాకు అమ్మమ్మ వుంది. ఆమె మునిసిపల్ కళ్ళజోడు కూడా పెట్టుకుంటుంది."

తన పనిలో మునిగిపోయిన ఫైడరోవ్నా చిన్న పిల్లల్తో తిరిగి చాలా రోజులయింది. కూతురూ అల్లుడూ పార్టీ మీటింగుకు పోతూ అల్యోనాను తన కప్పగించారు ఆ సాయంత్రం. ఎట్లారా అని గాభరా పడింది. తన తల్లిదండ్రుల స్నేహితులు అప్పుడప్పుడు వాళ్ళిద్దర్లోమకాం వేసేవారు. అందుచేత పరుకు లేకుండా వుంది అల్యోనా. ఫైడరోవ్నా కొయకుర్రా కూచొని కబుర్లు మొదలెట్టింది. ప్రొజెక్టుని గురించి తనవేలు చివర చూపించింది. అమ్మమ్మను మరి వేధించలేదు. ఆమె కళ్ళల్లోకి చూసింది. అల్యోనా కన్నుల్లో ఆశ్చర్యంగాని కోపంగాని వ్యక్తిగావడంలేదు. నిరుత్సాహం మాత్రం కనిపిస్తోంది.

'అనగా అనగా ఒకప్పుడు' అనే మామూలుమాట వదిలేసి తన కథే మొదలెట్టింది ఏమైనాసరేఅని! "అమ్మాయ్. మీ అమ్మ నాన్న యిప్పుడు కడుతున్న పవర్ స్టేషంటు వున్న ప్రదేశంలో ఓసారి యుద్ధం జరిగింది." అంతర్జాతీయ సమాసభల్లో వుపన్యసించినప్పుడుకూడ మాటలు తడబడలేదు. అలాంటిది యీ మాటలు ఉచ్చరించేసరికి ఫైడరోవ్నాకు ముచ్చెమటలు పోసినట్లయింది.

"ఫాసిస్టుల్తో యుద్ధం చేసినప్పుడా?" అమ్మమ్మ వొళ్లో సర్దుకుంటూ అడిగింది అల్యోనా.

"కాదు. చాలా సంవత్సరాల కిందట అంతర్యుద్ధంరోజుల్లో ఒక పక్క ఎర్రపైన్యాలు, రెండోపక్క తెల్లపైన్యాలు."

"తెల్లపైన్యాలంటా వెందుకు? తెల్లడ్రస్సు వేసుకున్నాయనా యేమిటి?"

"జారుతిరపున ప్రజలకు వ్యతిరేకంగా పోట్లాడిన ఆ పైన్యాలని అలాగే పిలుస్తారు."

"దోదన్ జాక్?"

దీనికి జవాబు చెప్పాల్సి వచ్చింది. సులభమైన మాటల్లో మనవరాలు అర్థం చేసుకునేట్లు, ఎర్రపైన్యం ఎందుకు పోరాడిందో, తెల్లపైన్యం ఎందుకు పోరాడిందో వివరించి చెప్పింది. అట్లాగే జార్‌ను గురించి - కట్టుకథగాక నిజంగానే - భూస్వాములు, ఫ్యాక్టరీ యజమానులు, వర్తకుల్ని గురించి వివరించింది.

యువతిగా వున్నప్పుడు ఫైడరోవ్నా ప్రచార కార్యకర్త. మనవరాలు, తనిప్పుడు చెబుతున్నదంతా శ్రద్ధగా వింటున్నట్లు గమనించింది ఫైడరోవ్నా. ఆమెకు గుర్తొస్తున్న సంగతులు గాకుండా ఏదో కల్పిత గాథ చెబుతున్నట్లుగా వుంది. అల్యోనాకు యిదంతా ఒక్కసారి అర్థంగావటంలే. భూస్వాములు, ఫ్యాక్టరీ యజమానులు, వైతు కూలీల శ్రమఫలితాన్ని జేబుల్లో వేసుకుంటే పోలీసులుపోయి వారి వెందుకుఅరెస్టు చేయలేకో అర్థంగాలేదు. దీనిక్కూడా వాబుచెప్పాల్సివచ్చింది. ఫైడరోవ్నా కోల్కా వెనకేరింది. ఆ చిన్నపిల్ల హృదయాన్ని తనవశం చేసుకుంది.

పాత ప్రపంచాన్ని ఒకసారికళ్ళకు కట్టినట్లు వర్ణించడం మూలంగా అల్యోనా శ్రద్ధమరింతఎక్కువయింది. ఫైడరోవ్నాయిక ఫరవాలేదులే అన్న ధీమాతో తనకథ సాగించింది.

"అయితే అమ్మాయి అక్కడ జరిగిందన్నమాట యుద్ధం. తెల్లవాళ్ళొచ్చి ఎర్రవాళ్ళ నెదుర్కొన్నారు. సస్యశ్యామలమైన యీ భూమ్నీ తమవశం చేసుకోడం వాళ్ళ ఉద్దేశం. అవి లాక్కుంటే మాస్కోలోనూ యితర పట్నాల్లోనూ వున్న కార్మికులికి అన్నంవుండదు. ఎర్రవాళ్ళ పరిస్థితి తెలుసు. అందుకే ప్రాణాలమీద ఆశ వదిలేసి ఎదుర్కొన్నారు. తెల్లవాళ్ళ పరిపాలనకింద వున్న కార్మికులు ఎర్రవాళ్లకి సహాయం చేసేందుకు ప్రయత్నించారు. వాళ్ళల్లో రహస్యంగా పని చేస్తున్న కమ్యూనిస్టులుకూడా వున్నారు. రహస్యంగా అంటే భూమిలో గోతులు తవ్వుకుని వున్నారని అనుకోకు."

"లేదులే, వాళ్ళంతా అలెగ్ కోషి వాయ్‌లాంటి వాళ్లు కదూ?" అర్థమైనట్లంది అల్యోనా.

"అవును అలెగ్‌లాంటివారే అయితే అందరికన్నా పెద్దవాళ్లు చాలా మందివున్నారు. ఒకసారి ఎర్రవాళ్ల పైన్యాధికారి ఒక పట్నాని కోవుత్తరం పంపాల్సివచ్చింది. ఆవుత్తరంలో ఏవుందో తెలుసా?-ఎర్రపైన్యాలు పట్నం పోలిమేరల్లో కొచ్చినప్పుడు, రహస్య కార్యకర్తలు కాల్చుకులు, ఎర్రపైన్యాలకు ఏ విధంగా సహాయం చేయాలో, ఎలా చేయాలో తెలిపే ప్లానువుంది. ఆవుత్తరాన్ని చేరయ్యడం చాలా కష్టమైన పని. తెల్లవాళ్ళు అలాంటివంటే వేయి కళ్ళతో చూస్తుంటారు. ఎర్రవాడినిగాని పట్టుకున్నారంటే వాడిని

(మిగతా 4వ పేజీలో)